గణేశ అష్టకం

- భావార్థముతో -

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్, 3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

శ్రీగణేశపురాణే ఉపాసనాఖండే శ్రీ గణేశాష్టకమ్

- భావార్థముతో -

01. యతోఽనంతశక్తే రనంతాశ్చజీవా
యతో నిర్గుణా దప్రమేయా ద్గుణాస్తే।
యతోభాతి సర్వం త్రిధా బేధ భిన్నం
సదా తం గణేశం నమామో భజామః॥

ఓ నిర్గుణ పరమాత్మా! అనంతశక్తి స్వరూపుడా! అనేక జీవ ఆత్మస్వరూపుడా! అప్రమేయ గుణస్వరూపుడా! నీకివే మా నమోవాకములు! అనంతమూ నిర్గుణమూ అపరిమితమూ అయి భేదరహితమైన అనాద్యంతమౌ నీ పరబ్రహ్మ స్వరూపమునకు సదా గణేశదేవునకు నమో నమో భజింతుముగాక!

- - - === - - -

02. యతాశ్చావిరాసీజ్జగత్సర్వమే తత్తథా-
బ్జాసనో విశ్వగో విశ్వగోప్తా।
తథేంద్రాదయో దేవసంఘా మనుష్యాః
సదా తం గణేశం నమామో భజామః॥

ఎవరినుంచి ఈ సమస్త విశ్వమూ సమస్త చరాచర జీవస్వరూపములు సృష్టికర్తయగు పద్మసంభవుడూ, విశ్వదేవతలూ, అష్టదిక్పాలకులూ ఉద్భవించారో అట్టి విశ్వరక్షకుడు, సమస్త సృష్టికర్త యైన నీకిదే నమోవాకములు. సమస్త సృష్టిరూపమగు ఇంద్రాది సర్వదేవతలు, దైత్యసంఘములు, మనుష్య కీటక పశుగణములు ఇలా సమస్త రూపములూ ధరించిన గణేశ భగవానుడా! నీకిదే నమస్కారము.

- - - === - - -

03. యతో వహ్ని భానూ భవో భూర్జలం చ
యతః సాగరాశ్చంద్రమా వ్యోమ వాయుః।
యతః స్థావరా జంగమా వృక్షసంఘాః
సదా తం గణేశం నమామో భజామః॥

ఓ అంతరాత్మస్వరూపుడా! అంతర్యామీ! ఎవరినుండి ఈ అగ్నిహోత్రము, ఆకాశమూ, భూమీ, జలము, సప్త సముద్రాలూ, చంద్రాది గ్రహనక్షత్రములు, వాయువూ, స్వర్గమూ, సమస్త స్థావర జంగమాత్మకమైన వృక్షసంఘములూ ఈ సృష్టిస్వరూపం ధరించి ఆవిర్భవించాయో అట్టి భగవంతుడైన గణేశునకు నమో నమో నమస్కారం.

- - - === - - -

04. యతో దానవాః కిన్నరా యక్షసంఘాః
యతశ్చారణా వారణాః శ్వాపదాశ్చ।
యతః పక్షికీటా యతో వీరుధశ్చ
సదా తం గణేశం నమామో భజామః॥

ఎవరినుండి, యక్ష, దానవ, కిన్నెర, సిద్ధ, చారణ, అశ్వ, మృగ పక్షిసంఘములు జన్మించాయో అట్టి సృష్టికర్త, అంతరాత్మ స్వరూపుడూ, పరమాత్ముడైన గణేశ దేవునికి నమో నమో నమస్కారములు సమర్పించి భజింతుముగాక!

- - - === - - -

05. యతో బుద్ధిరజ్ఞాననాశో ముముక్షోర్యతః
సంపదో భక్త సంతోషికాః స్యుః।
యతో విఘ్ననాశో యతః కార్యసిద్ధిః
సదా తం గణేశం నమామో భజామః॥

Kiron Type Institute
కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

ఎవరివల్ల మాకీ బుద్ధి, అజ్ఞానమును నశింప చేసే ఈ జ్ఞానమూ మోక్షమును కోరవలెననే ఈ వివేకమూ కల్గినవో అట్టి ఆత్మ ప్రచోదకునకు, పరబ్రహ్మమూర్తి విఘ్న వినాశకునకు గణేశునకు సమస్త కార్యసిద్ధి ప్రదాతయైన గణపతికి నమస్కారం. హెచ్చుగా మా నమస్కారం. భక్తులకు సంపదలను, సంతోషములను, కోరిన కోరికలు తీర్చే వరప్రదునకు విఘ్న నివారణకు, సమస్త కార్యసిద్ధీ అనుగ్రహించే దేవదేవేశా! గణేశా! నీకిదే శరణు! శరణు!

– – – === – – –

06. యతః పుత్రసంపద్యతో వాంఛితార్థో
యతోఽ భక్త విఘ్నా స్తథానేకరూపాః।
యతః శోకమోహౌ యతః కామ ఏవ
సదా తం గణేశం నమామో భజామః॥

ఎవరినుండి పుత్ర కళత్ర సంపద, భోగము, సమస్త సౌఖ్యములు కోరిన కోరికలన్నీ అనుగ్రహించబడుతున్నాయో అట్టి ఏకమూర్తియగు అనేక స్వరూపుడు, భక్తి విద్యా ప్రదునకు సర్వేశ్వరునకు ఇవే మా నమస్సులు. మాలోని శోకమోహములు, కోరికలు ఎక్కడ నుండి కలుగుతున్నాయో వాటిని నివారించే జ్ఞానము, ముముక్షుత్వము, వివేకమును తిరిగి మాకు ఎవరు ప్రసాదిస్తున్నారో అట్టి గణేశదేవునకు నమో నమో నమస్కారము.

– – – === – – –

07. యతోఽ నంతశక్తిః స శేషో బభూవ
ధరాధారణే నేకరూపే చ శక్తః।
యతోఽ నేకధా స్వర్గలోకా హి నానా
సదా తం గణేశం నమామో భజామః॥

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

ఏ పరమాత్ముని అనంతశక్తిచేత ఆదిశేషుడు భూమిని మోయగల శక్తి వంతుడయ్యాడో, అనేక రూపములు ధరించి అనేక విధములుగా స్వర్గ, పాతాళ, బ్రహ్మ లోకాలలో సాక్షాత్కరించిన నానారూపధరుడగు గణేశస్వామికి నమో నమో నమస్కారము.

- - - === - - -

08. యతో వేద వాచో వికుంఠా మనోభిః
సదా నేతి నేతీతి యత్తాగృణంతి।
పరబ్రహ్మరూపం చిదానంద భూతం
సదా తం గణేశం నమామో భజామః॥

ఏ భగవంతుని స్తుతించలేక వేదములే మాటపెగలక మూగపోయినవో, మనస్సుకు సహితం అందని పరబ్రహ్మరూపియగు బ్రహ్మతత్త్వముగా " నేతి నేతి " అని వర్ణించలేక పోయాయో, చిత్, సత్, ఆనంద స్వరూపునకు, పరబ్రహ్మ స్వరూపునకు, సదా గణేశ స్వరూపునకు నమస్కారము. నమో నమో నమః॥

- - - === - - -

శ్రీ గణేశ ఉవాచ:

09. పునరూచే గణాధీశః స్తోత్రమేతత్ప ఠేన్నరః।
త్రిసంధ్యం త్రిదినం తస్య సర్వకార్యం భవిష్యతి।
యో జపే దృష్టదివసం శ్లోకాష్టకమిదం శుభమ్।
అష్టవారం చతుర్థ్యాం తు సోఽష్టసిద్ధి రవాప్నుయాత్।
యః పఠేన్మాస మాత్రం తు దశవారం దినే దినే।

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

స మోచ యే ద్బంధగతం రాజవధ్యం న సంశయః।

విద్యాకామో లభోద్విద్యామ్ పుత్రార్థీపుత్ర మాప్నుయాత్।

వాంఛితాల్లభతే సర్వానేక వింశతి వారతః।

యో జపేత్పరయా భక్త్యా గజానన పరో నరః।

ఏవముక్త్వా తతో దేవశ్చాంతర్ధానం గతః ప్రభుః।

- - - === - - -

- - - ఇతి శ్రీ గణేశ పురాణే ఉపాసనా శ్రీ గణేశాష్టకం సంపూర్ణమ్ - - -

- - - === - - -

Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్

కిరణ్ టైప్ ఇన్‌స్టిట్యూట్
Kiron Type Institute
Kiron Type Institute

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)